# ప్రతిభ గ్రూప్స్ ప్రత్యేకం

# సౌరవిద్యుత్ ఉత్పత్తిలో ప్రథమ స్థానంలో ఉన్నది..?

## ఇండియన్ జాగ్రఫీ

### భారతదేశం – శక్తి/ ఇంధన వనరులు

**1.** కింద పేర్కొన్నవాటిలో దేశంలోని ప్రధాన సంప్రదాయ ఇంధన వనరులు ఏవి?
1) బొగ్గు 2) అణుఇంధనం
3) ముడిచమురు, సహజవాయువు 4) పైవన్నీ

**2.** దేశంలోని ప్రధాన సంప్రదాయేతర ఇంధన వనరులు ఏవి?
1) జల విద్యుత్, పవన విద్యుత్
2) సౌర శక్తి, భూతాప శక్తి
3) వేలా శక్తి, బయోమాస్ 4) పైవన్నీ

**3.** కింద పేర్కొన్నవాటిలో పునరుత్పత్తికాని ఇంధన వనరు ఏది?
1) పవన శక్తి 2) సౌర శక్తి
3) అణు శక్తి 4) భూతాప శక్తి

**4.** కిందివాటిలో పునరుత్పత్తి అయ్యే ఇంధన వనరు ఏది?
1) థర్మల్ విద్యుత్‌శక్తి 2) వేలా శక్తి
3) అణుశక్తి 4) ముడి చమురు

**5.** దేశంలో థర్మల్ విద్యుత్ ఉత్పత్తి, నిర్వహణ కోసం నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ (NTPC) ను ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1955 2) 1969 3) 1975 4) 1981

**6.** దేశంలో అత్యధికంగా ఉత్పత్తి అవుతున్న విద్యుత్ ఏ రకానికి చెందింది?
1) థర్మల్ విద్యుత్ 2) అణు విద్యుత్
3) పవన విద్యుత్ 4) సౌర విద్యుత్

**7.** 1947 నాటికి దేశంలో ఉత్పత్తి అవుతున్న మొత్తం విద్యుత్ ఎంత? (మెగావాట్లలో)
1) 16664 మె.వా. 2) 1362 మె.వా.
3) 8942 మె.వా. 4) 6972 మె.వా.

**8.** 2015 నాటికి దేశంలో ఉత్పత్తి అవుతున్న మొత్తం విద్యుత్ ఎంత? (మెగావాట్లలో)
1) 105046 మె.వా. 2) 271722 మె.వా.
3) 86970 మె.వా. 4) 56430 మె.వా.

**9.** దేశంలోనే థర్మల్ విద్యుత్ ఉత్పత్తిలో ప్రథమ స్థానంలో ఉన్న రాష్ట్రం ఏది?
1) ఆంధ్రప్రదేశ్ 2) తమిళనాడు
3) మహారాష్ట్ర 4) ఉత్తర్ ప్రదేశ్

**10.** దేశంలో ఉత్పత్తయ్యే మొత్తం విద్యుత్‌లో థర్మల్ విద్యుత్ ద్వారా సుమారు ఎంత శాతం ఉత్పత్తి అవుతుంది?
1) 70 శాతం 2) 60 శాతం
3) 80 శాతం 4) 50 శాతం

**11.** కిందివాటిలో సహజవాయువు ఆధారిత విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు ఏవి?
1) అంటా - రాజస్థాన్
2) దాద్రి, పూంచహార్ - ఉత్తర్ ప్రదేశ్
3) కవాస్, గాంధార - గుజరాత్ 4) పైవన్నీ

**12.** దేశంలో ప్రభుత్వ రంగంలో ఏర్పాటు చేసిన మొట్టమొదటి సహజవాయు ఆధారిత విద్యుత్ కేంద్రం ఏది?
1) విజ్జేశ్వరం - ఆంధ్రప్రదేశ్
2) జేగురుపాడు - ఆంధ్రప్రదేశ్
3) అంటా - రాజస్థాన్
4) దాద్రి - ఉత్తర్ ప్రదేశ్

**13.** 4000 మెగావాట్ల కంటే ఎక్కువ సామర్థ్యం కలిగిన థర్మల్ విద్యుత్ కేంద్రాలను ఏమంటారు?
1) సూపర్ థర్మల్ విద్యుత్ కేంద్రాలు
2) థర్మల్ విద్యుత్ కేంద్రాలు
3) అల్ట్రామెగా విద్యుత్ కేంద్రాలు 4) ఏదీకాదు

**14.** 1947 నాటికి దేశంలో ఉత్పత్తి అవుతున్న జలవిద్యుత్ మొత్తం ఎంత?
1) 756 మె.వా. 2) 508 మె.వా.
3) 430 మె.వా. 4) 612 మె.వా.

**15.** 2015 నాటికి దేశంలో ఉత్పత్తి అవుతున్న జలవిద్యుత్ మొత్తం ఎంత?
1) 41267 మె.వా. 2) 60210 మె.వా.
3) 38430 మె.వా. 3) 72416 మె.వా.

**16.** దేశంలో మొట్టమొదటి జలవిద్యుత్ కేంద్రాన్ని 1902 లో ఎక్కడ ఏర్పాటు చేశారు?
1) శివ సముద్రం జలపాతం వద్ద శరావతి నదిపై
2) బాక్రానంగల్ వద్ద సట్లెజ్ నదిపై
3) మెట్టూరు వద్ద కావేరి నదిపై
4) చిలక సరస్సు వద్ద మహానదిపై

★ దేశంలో రంగాలవారీగా విద్యుత్ వినియోగం శాతాల్లో..
✪ పరిశ్రమ - 44.84; ✪ గృహ వినియోగం - 22.01
✪ వ్యవసాయ రంగం - 17.03; ✪ వాణిజ్య రంగం - 8.9

★ దేశంలో గ్యాస్ ఆధారంగా పనిచేసే థర్మల్ విద్యుత్ కేంద్రాలు:
✪ రాజస్థాన్ - అంటా; ✪ గుజరాత్ - కవాస్
✪ ఉత్తర్ ప్రదేశ్ - దాద్రి, ఔరియా; ✪ ఆంధ్రప్రదేశ్ - విజ్జేశ్వరం

★ దేశంలో భూతాప విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు:
✪ పూగాలోయ - జమ్మూ కశ్మీర్; ✪ తాతపాని - ఛత్తీస్‌గఢ్
✪ మణికరణ్ - హిమాచల్‌ప్రదేశ్; ✪ తువ - గుజరాత్
✪ ఉనామ్ - మహారాష్ట్ర



**17.** కిందివాటిలో దేశంలోనే అతిపెద్ద జలవిద్యుత్ కేంద్రం ఏది?
1) ఇందిరా సాగర్ 2) బాక్రానంగల్
3) మహాత్మాగాంధీ 4) శ్రీశైలం

**18.** దేశంలో ఉత్పత్తి అవుతున్న మొత్తం విద్యుత్‌లో జలవిద్యుత్ ద్వారా సుమారు ఎంత శాతం ఉత్పత్తి అవుతోంది?
1) 15 శాతం 2) 20 శాతం
3) 25 శాతం 4) 30 శాతం

**19.** కిందివాటిలో కేరళలో ఉన్న జలవిద్యుత్ కేంద్రాలు ఏవి?
1) ఇడుక్కి, పల్లివసల్
2) కుట్టియాడి, షోలయార్
3) శబరగిరి, నేరిమంగళం 4) పైవన్నీ

**20.** కాక్రపర్, ఉకీమ్ జలవిద్యుత్ కేంద్రాలు ఏ రాష్ట్రానికి చెందినవి?
1) మహారాష్ట్ర 2) మధ్యప్రదేశ్
3) గుజరాత్ 4) ఛత్తీస్‌గఢ్

**21.** మయూరాక్షి జలవిద్యుత్ కేంద్రం ఏ రాష్ట్రంలో ఉంది?
1) పశ్చిమ బంగ 2) ఉత్తర్ ప్రదేశ్
3) బిహార్ 4) హరియాణా

**22.** కింద పేర్కొన్న జలవిద్యుత్ కేంద్రాలకు సంబంధించిన సరికాని జత ఏది?
1) మండి - హిమాచల్ ప్రదేశ్
2) శారద - ఉత్తర్ ప్రదేశ్
3) గాంధీసాగర్ - మధ్యప్రదేశ్ 4) ఏదీకాదు

**23.** ఓంకారేశ్వర్ జలవిద్యుత్ కేంద్రం ఏ రాష్ట్రంలో ఉంది?
1) మధ్యప్రదేశ్ 2) ఉత్తర్ ప్రదేశ్
3) హిమాచల్ ప్రదేశ్ 4) ఝార్ఖండ్

**24.** 2015 నాటికి దేశంలో ఉత్పత్తి అవుతున్న అణువిద్యుత్ ఎంత?
1) 10250 మె.వా. 2) 2456 మె.వా.
3) 5780 మె.వా. 4) 4230 మె.వా.

**25.** దేశంలో ఉత్పత్తి అవుతున్న మొత్తం విద్యుత్‌లో అణువిద్యుత్ ద్వారా సుమారు ఎంత శాతం ఉత్పత్తి అవుతోంది?
1) 4.5 శాతం 2) 2.1 శాతం
3) 6.4 శాతం 4) 1.5 శాతం

**26.** దేశంలో ఏర్పాటు చేసిన మొదటి అణువిద్యుత్ కేంద్రం ఏది?
1) రావత్‌భటా -రాజస్థాన్
2) తారాపూర్ - మహారాష్ట్ర
3) కల్పకం - తమిళనాడు 4) కాక్రపర - గుజరాత్

**27.** కైగా అణువిద్యుత్ కేంద్రం ఏ రాష్ట్రంలో ఉంది?
1) కర్ణాటక 2) ఉత్తర్ ప్రదేశ్
3) రాజస్థాన్ 4) బిహార్

**26.** కిందివాటిలో ఉత్తర్ ప్రదేశ్‌లో ఉన్న అణువిద్యుత్ కేంద్రం ఏది?
1) కూడంకుళం 2) రావత్‌భటా
3) నరోరా 4) తారాపూర్

**29.** దేశంలో ఏర్పాటైన మొట్టమొదటి అణురియాక్టర్ పేరు ఏమిటి?
1) కామిని 2) అప్సర 3) ధనుష్ 4) శివాలిక్

**30.** కిందివాటిలో దేశంలో అత్యధిక స్థాపిత సామర్థ్యం ఉన్న అణువిద్యుత్ కేంద్రం ఏది?
1) తారాపూర్ 2) రావత్‌భటా
3) నరోరా 4) కాక్రపర

**31.** దేశంలో మొట్టమొదటి భారజల కేంద్రాన్ని ఎక్కడ ఏర్పాటు చేశారు?
1) కోటా - రాజస్థాన్ 2) మణుగూరు - తెలంగాణ
3) నంగల్ - పంజాబ్ 4) బరోడా - గుజరాత్

**32.** కిందివాటిలో భారజల కేంద్రాలు కానివి ఏవి?
1) తాల్చేర్, హజీరా 2) ట్యుటికోరిన్, థాల్
3) బరోడా, నంగల్ 4) ఏదీకాదు

**33.** పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో నిర్మించిన మొదటి అణువిద్యుత్ కేంద్రం ఏది?
1) తారాపూర్ 2) రావత్‌భటా
3) కాక్రపర 4) కల్పకం

**34.** 2015 నాటికి దేశంలో సౌర విద్యుత్ ద్వారా ఉత్పత్తి అవుతున్న మొత్తం విద్యుత్ ఎంత?
1) 1450 మె.వా. 2) 3008 మె.వా.
3) 3743 మె.వా. 4) 4055 మె.వా.

**35.** దేశంలో మొట్టమొదటి సౌరవిద్యుత్‌ను ఉత్పత్తి చేసిన ప్రాంతం ఏది?
1) భుజ్ - గుజరాత్
2) కన్యాకుమారి - తమిళనాడు
3) కళ్యాణ్‌పూర్ - ఉత్తర్ ప్రదేశ్
4) బోగ్లామ్‌సా - జమ్మూ కశ్మీర్

**36.** భారతదేశంలో అతిపెద్ద సౌరతటాకం (ఉత్పత్తికేంద్ర) పేరు ఏమిటి?
1) మహారాష్ట్రలోని షిర్డీ 2) గుజరాత్‌లోని భుజ్
3) హిమాచల్ ప్రదేశ్‌లోని మణికరణ్
4) గుజరాత్‌లోని మాండవి

**37.** దేశంలో సౌరవిద్యుత్ ఉత్పత్తిలో ప్రథమ స్థానంలో ఉన్న రాష్ట్రం ఏది?
1) గుజరాత్ 2) తమిళనాడు
3) మధ్యప్రదేశ్ 4) రాజస్థాన్

**38.** 2015 నాటికి దేశంలో పవన విద్యుత్‌ను ఎంత మొత్తంలో ఉత్పత్తి చేస్తున్నారు?
1) 23444 మె.వా. 2) 20450 మె.వా.
3) 15260 మె.వా. 4) 18290 మె.వా.

**39.** దేశంలో పవన విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం అధికంగా ఉన్న రాష్ట్రం ఏది?
1) ఆంధ్రప్రదేశ్ 2) తమిళనాడు
3) గుజరాత్ 4) కేరళ

**40.** దేశంలోని మొత్తం విద్యుత్ ఉత్పత్తిలో పవన విద్యుత్‌ద్వారా సుమారు ఎంత శాతం ఉత్పత్తి అవుతోంది?
1) 12.5 శాతం 2) 8.5 శాతం
3) 10 శాతం 4) 7.2 శాతం

**41.** గుజరాత్‌లోని మాండవి ప్రాంతం ఏ విద్యుత్ ఉత్పత్తికి ప్రసిద్ధి చెందింది?
1) సౌర విద్యుత్ 2) పవన విద్యుత్
3) భూతాప విద్యుత్ 4) తరంగ విద్యుత్



రచయిత
- ఎస్.వి. నారాయణ
విషయ నిపుణులు

**42.** తమిళనాడులోని ముప్పాండల్ ప్రాంతం ఏ విద్యుత్ ఉత్పత్తికి ప్రసిద్ధి చెందింది?
1) పవన విద్యుత్ 2) వేలాతరంగ విద్యుత్
3) సౌర విద్యుత్ 4) బయోగ్యాస్ విద్యుత్

**43.** అనంతపురం జిల్లాలోని రామగిరి ప్రాంతం దేనికి ప్రసిద్ధిగాంచింది?
1) సౌర విద్యుత్ ఉత్పత్తికి
2) భూతాప విద్యుత్ ఉత్పత్తికి
3) పవన విద్యుత్ ఉత్పత్తికి 4) ఏదీకాదు

**44.** కేరళలోని విజింజం దేనికి ప్రసిద్ధి చెందింది?
1) పవన విద్యుత్‌కు 2) తరంగ విద్యుత్‌కు
3) భూతాప విద్యుత్‌కు 4) సౌర విద్యుత్‌కు

**45.** దేశంలోని మొదటి భూతాప విద్యుత్ ఉత్పత్తి కేంద్రం ఏది?
1) గుజరాత్‌లోని - కాంబే
2) ఝార్ఖండ్‌లోని - సూరజ్ ఖండ్
3) జమ్మూ కశ్మీర్‌లోని - పుగాలేమా
4) హిమాచల్‌ప్రదేశ్‌లోని - మణికరణ్

**46.** జమ్మూ కశ్మీర్‌లోని పుగాలేమా ప్రాంతం ఏ విద్యుత్ ఉత్పత్తికి ప్రసిద్ధి చెందింది?
1) పవన విద్యుత్ 2) సౌర విద్యుత్
3) భూతాప విద్యుత్ 4) బయోగ్యాస్ విద్యుత్

**47.** ఓషన్ థర్మల్ ఎనర్జీ కేంద్రాన్ని ఎక్కడ ఏర్పాటు చేశారు?
1) ట్యుటికోరిన్ - తమిళనాడు
2) కాంబే - గుజరాత్ 3) కొచ్చిన్ - కేరళ
4) విశాఖపట్నం - ఆంధ్రప్రదేశ్

**48.** దేశంలో అత్యధికంగా బయోగ్యాస్ ప్లాంట్లు ఉన్న రాష్ట్రం ఏది?
1) గుజరాత్ 2) మహారాష్ట్ర
3) ఉత్తర్ ప్రదేశ్ 4) ఆంధ్రప్రదేశ్

**49.** రాజస్థాన్‌లోని సిరోహి దేనికి ప్రసిద్ధి చెందింది?
1) బయోమాస్ ఆధార విద్యుత్‌కు
2) భూతాప విద్యుత్‌కు
3) తరంగ విద్యుత్‌కు 4) సౌర విద్యుత్‌కు

**50.** దేశంలో కింది ఏ రంగాలు అధిక మొత్తంలో విద్యుత్‌ను వినియోగించుకుంటున్నాయి?
1) వ్యవసాయ రంగం 2) రైల్వే రంగం
3) పారిశ్రామిక రంగం 4) గృహ వినియోగం

### జవాబులు

| | | | | |
|---|---|---|---|---|
| 1-4 | 11-4 | 21-1 | 31-3 | 41-2 |
| 2-4 | 12-1 | 22-4 | 32-4 | 42-1 |
| 3-3 | 13-3 | 23-1 | 33-2 | 43-3 |
| 4-2 | 14-2 | 24-3 | 34-3 | 44-2 |
| 5-3 | 15-1 | 25-2 | 35-3 | 45-4 |
| 6-1 | 16-1 | 26-2 | 36-2 | 46-3 |
| 7-2 | 17-2 | 27-1 | 37-4 | 47-1 |
| 8-2 | 18-1 | 28-3 | 38-1 | 48-2 |
| 9-3 | 19-4 | 29-2 | 39-2 | 49-1 |
| 10-1 | 20-3 | 30-1 | 40-2 | 50-3. |